వయసేమో పదహారు పరిగెత్తే సెలయేరు పరువాల సిత్రాలు పడుచోళ్ళ ఆత్రాలు

నిదరోని నేత్రాలు నిలువెల్లా గాత్రాలు మతిపోయే అందాలు శతకోటి దండాలు

వాన వాన వల్లప్ప తిరుగుదామిల నింగి నేల హరివిల్లై కలుపుదామిల

మబ్బుల్లో హంస లాగ మల్లెల్లో మంచులాగ కన్నుల్లో సిగ్గులాగా వెన్నెల్లో ముగ్గు లాగ

దోసిట్లో చినుకు లాగ వాకిట్లో తులసి లాగ వరిచేలో గువ్వ లాగ పెదవుల్లో నవ్వు లాగ

మనమంతా గంతులాడుదాం సిరిముప్పై చిందులాడుదాం

సరదాగా ఆటలాడుదాం పరువాల పాట పాడుదాం

వాన వాన వల్లప్ప తిరుగుదామిలా నింగి నేల హరివిల్లై కలుపుధామిలా

తుళ్ళిపడే ఈడులో తుమ్మ చెట్టు నీడలో చెమ్మ చెక్క ఆటలాడుదాం

పొద్దు పొడుపు వేళలో అత్త మడుగు వాగులో ఆదమరిచి ఈదులాడుదాం

పక్కింటి లోన కుర్రాణ్ణి కదుపుదామ ఆహ ఆహ ఆహ ఆ

పక్కింటి లోన కుర్రాణ్ణి కదుపుదామ మాటలతో మాయ చేసి కథాకళి ఆడిద్దామ

గుండ్రంగా తిప్పిద్దామ గుంజీలే తీయిద్దామ గుండ్రంగా తిప్పిద్దామ గుంజీలే తీయిద్దామ

వాన వాన వల్లప్ప తిరుగుదామిలా నింగి నేల హరివిల్లై కలుపుదామిలా

గడ్డివాము చాటుగా లంక చుట్ట ఘాటుగా గుప్పు గుప్పు మంటూ లాగుదాం

ఊరి పెద్ద గుట్టుగా రంగి తోటి పచ్చిగా కులుకుతున్న మాట చాటుదాం

కోవెల్లో చేరి కోలాట మాడెద్దామ టింక టికరి టింక హే టింక టక ఆహ

కోవెల్లో చేరి కోలాట మాడెద్ధామ వీధుల్లో చేరి మనం వసంతాలు ఆడేద్ధామా

వొయ్యారం ఒలికిద్దామ సంగీతం పలికిద్దామా వొయ్యారం ఒలికిద్దామ సంగీతం పలికిద్ధామా

వాన వాన వల్లప్ప తిరుగుదామిలా నింగి నేల హరివిల్లై కలుపుదామిలా

ఒహోహో మబ్బుల్లో హంస లాగ మల్లెల్లో మంచులాగ కన్నుల్లో సిగ్గులాగా వెన్నెల్లో ముగ్గు లాగ

దోసిట్లో చినుకు లాగ వాకిట్లో తులసి లాగ వరిచేలో గువ్వ లాగ పెదవుల్లో నవ్వు లాగ

మనమంతా గంతులాడుదాం సిరిముప్పై చిందులాడుదాం సరదాగా ఆటలాడుదాం పరువాల పాట పాడుదాం



Contributed By: Sumalatha M